## పిడుగులతో కూడిన భారీ వర్షం

### ముగ్గురికి గాయాలు, మేక మృతి


అస్వస్థతకు గురైన ధనంజయలురాజు

నాగలాపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:
తిరుపతి జిల్లా నాగలాపురం మండలం, ఎస్ఎస్ పురం గ్రామంలో గురువారం సాయంత్రం పిడుగులు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ ఘటనలో స్థానిక గ్రామస్తులైన సుస్మిత రెడ్డి, వ్యవసాయ పొలాల్లో కూలిపనికి వెళ్లిన శేఖర్, మేకలను మేపుతున్న ధనంజయలురాజుపై పిడుగు పడింది. పిడుగు దాటికి ధనంజయలురాజు అపస్మారక స్థితి లోకి వెళ్ళగా, ఆయన మేక ఒకటి అక్కడికక్కడే మృతిచెందింది. శేఖర్, సుస్మితరెడ్డిల పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న జనసేన మండల సంయుక్త కార్యదర్శి వెంకటేష్ వెంటనే అంబులెన్స్‌కు కాల్ చేసి క్షతగాత్రులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. వారికి నాగలాపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

# తిరుపతి - చిత్తూరు

30 ఏళ్ళ ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## ఏనుగు బీభత్సం..

### ఇంటి తలుపు, మంచం ధ్వంసం



చిన్నగొట్టిగల్లు, అక్టోబర్ 8 ప్రభాతవార్త:
చిన్నగొట్టిగల్లు మండలం తుమ్మచేనుపల్లికి చెందిన మిట్టపల్లి చంద్రారెడ్డికి చెందిన బావి వద్ద ఉన్న ఇంటిపై ఏనుగు దాడి చేసింది. ఇంటి తలుపును ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించిన ఏనుగు మంచాన్ని బయటకు లాగి ధ్వంసం చేసింది. దీంతో చంద్రారెడ్డి కుటుంబం భయాందోళనకు గురైంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతున్నది ఇప్పటివరకు ఏనుగులు పంట లు మాత్రమే నాశనం చేసేవి. ఇప్పుడు ఇంటి తలుపు పగోలగొట్టి మంచం విరచడం తో ఎప్పుడు ఏమి జరుగుతుందో అని రైతులు భయపడుతున్నారు. అధికారులు ఏనుగులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నార్లు.

# జనాల్లో కనబడదామప్పో

### ఎన్నికలు వస్తున్న వేళ నేతల హడావిడి !!
### చిన్నచిన్న కార్యక్రమాలతో జనంలో వెళ్లేందుకు ఉబలాటం !!



కుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త
స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీల నేతలు మెల్లగా బయటకు వస్తున్నారు. ఇటు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నుంచి అటు అధికారం కోల్పోయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలవాలని ఉవ్విళ్లూరుతున్న నాయకులు అంతా ఇప్పుడు ఠంచనుగా ఇళ్లనుంచి వారి సొంత వ్యాపకాలు వదిలి జనంలో వెళ్లాలని ఉబలాట పడుతున్నారు. జనం మనల్ని గుర్తిస్తే చాలు అనుకుంటూ చిన్నచిన్న కార్యక్రమాలకు సైతం వెళ్లడం అక్కడ ఫోటోలు దిగడం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం ఇరు పార్టీలోను ఇప్పుడు కొనసాగుతోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజల్లో ఇంతవరకు కన్పించని నాయకులు సైతం ఇప్పుడు కుప్పం నియోజకవర్గంలో బయటకు వచ్చి అడపాదడపా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. కుప్పం మున్సిపాలిటీతో పాటు ఎంపిటిసి, జడ్పీటిసి, ఆపై పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమ అదృష్టం పరీక్షించుకుందామని ఎలాగూ రూలింగ్‌లో తెదేపా ఉంది కాబట్టి గెలిచే అవకాశాలు ఉంటాయని ఆయా నేతలు భావిస్తున్నారు. పనిలో పనిగా తమకే టికెట్ వస్తుందనే ఆశలు సైతం పెంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున సైతం పరిస్థితి కొంత ఇలాగే ఉంది. ఎటొచ్చీ ఆ పార్టీ అధిష్టానం అన్నిస్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టాలని ఇదివరకే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో ఎన్నికల్లో వైకాపా కూడా పోటీ చేయనుంది. దీంతో ఆ పార్టీ నేతలు కూడా చాలాకాలం తర్వాత జనంలోకి వచ్చి కన్పి ంచడం జరుగుతోంది. ఏది ఏమైనా నాయకుల హడావిడి మరికొంతకాలం చూడాల్సిందేనని అంతా ఎన్నికలపుణ్యం అంటూ జనం పేర్కొంటున్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికలు

### సోషల్ మీడియా కట్టడి: కలెక్టర్ వెంకటేశ్వర్

### ఎన్నికల భద్రతపై ప్రత్యేక నిఘా : ఎస్పి సుబ్బారాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ,ఎస్పీ

తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 8 ప్రభాతవార్త :
స్థానిక సంస్థలను ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం స్థానిక ఎన్నికల ప్రక్రియ ముందస్తు ఏర్పాట్ల పై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టరేట్ లోని మిని విసి హాల్ నుండి ఎస్‌పి ఎల్.సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ యం.జయకృష్ణ లతో కలసి స్థానిక ఎన్నికల నిర్వహణ ముందస్తు ఏర్పాట్ల పై జెడ్పి డిప్యూటీ సిఈఓ, డిపిఓ, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరు పేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, డిపిఓ సుశీలా దేవి, జెడ్ పి డిప్యూటీ సి ఈ ఓ వెంకట నారాయణ, డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాల్సి ఉన్నందున అధికారులు సమన్వయంతో, అప్రమత్తంగా పనిచేయాలని, అందుకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మేయర్, చైర్‌పర్సన్ స్థానాలకు నేరుగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, ఎన్నికల సామగ్రి, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్, పంచాయతీ టెండర్లను సమీక్షి ంచి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే అసత్య, దుష్ప్రచార సమాచారాన్ని సమర్థవంతంగా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పి సుబ్బరాయుడు అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విస్తృతంగా వీడియో గ్రఫీ, సీసీ కెమె రాల నిఘా ఉంటుందని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం

### - రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌కు వివరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త:
స్థానిక సంస్థల ఎన్నికలను పక్కాగా నిర్వహించడానికి తాము సిద్ధంగా వున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్ చంద్ర పునేతకు వివరించారు. ఎలక్షన్ కమీషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్‌చంద్ర పునేతా గురువారం కలెక్టర్లు, ఎస్పీలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడిలు హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషనర్ ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పక్కాగా నిర్వహించడానికి తాము సిద్ధంగా వున్నటఉ్ల చెప్పారు. రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అనిల్‌చంద్ర పునేతా మాట్లాడుతూ జిల్లాలో వార్డుల వారీగా, పంచాయతీల వారీగా తుది ఓటర్ల జాబితాలను లోపాలు లేకుండా సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించి, అక్కడ అవసరమైన అదనపు భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని ఎస్పీ తుషార్ డూడిని ఆదేశించారు. డిఆర్ఓ మోహన్‌కుమార్, జడ్పీ సిఇఓ రవికుమార్ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## వీసీలను తీర్చిదిద్దుతున్న సంస్కృత వర్సిటీ

### 30 మందికి పైగా ఆచార్యులకు వీసీ బాధ్యతలు



తిరుపతి విద్య, అక్టోబర్ 8 ప్రభాతవార్త
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం మరో ఆచార్యుడు కీలక విశ్వవిద్యాలయానికి నాయకత్వ బాధ్య తలు చేపట్టనున్నారు. అద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు, పరమాచార్య గురుకుల కేంద్రం డైరెక్టర్ ప్రొ. కె. గణపతి భట్ శ్రీ వెంకటేశ్వర వేదిక్ విశ్వ విద్యాలయం కులపతిగా నియమితులైన నేపథ్యంలో గురువారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అభినందన సభ నిర్వహించారు.చెలికాని అన్నారావు సభా భవనంలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి మాట్లాడుతూ గణపతి భట్‌కు శాస్త్రజ్ఞానంతోపాటు పరిపాలనా నైపుణ్యం ఉండటం ఆయనకు అప్పగించిన కొత్త బాధ్యతలకు దోహదపడుతుందన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో పనిచేసిన ఆచార్యుల్లో 30 మందికిపైగా వివిధ విశ్వవిద్యాలయాలకు వీసీలుగా సేవలందించడం సంస్థలోని విద్యా, పరిపాలనా ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు.గణపతి భట్ కొత్త బాధ్యతలు చేపట్టడం ద్వారా వైదిక విద్యా రంగానికి మరింత సేవ చేసే అవకాశం లభించిందని అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. అనంతరం ఆయనను విశ్వవిద్యాలయం తరఫున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె. వెంకటనారాయణరావు, అకాడమిక్ డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్ల, అద్వైత వేదాంత విభాగాధ్యక్షులు, పరమాచార్య గురుకుల కేంద్రం డైరెక్టర్ ప్రొ. సతీష్ కె.ఎస్., వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అధికారంలోకి రాగానే

## టిటిడి రాజకీయ బోర్డు రద్దు చేస్తాం

-హిందూ ధర్మపరిరక్షణకు కట్టుబడి ఉంటాం
-మఠాధిపతులు,పీఠాధిపతులకు అవకాశం
-తిరుపతిని మద్యరహితప్రాంతంగా తీర్చిదిద్దుతాం
-మాజీ ఎంపి విజయసాయిరెడ్డి



తిరుపతి,అక్టోబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:
తిరుమల క్షేత్రాన్ని రాజకీయాలకు వేదికగా మార్చడం సరికాదని, మా పార్టీ అధికారంలోకి రాగానే టిటిడి రాజకీయ బోర్డు రద్దుచేస్తామని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి సంచలన ప్రకటన చేశారు. హిందూ ధర్మపరిరక్షణకు కట్టుబడి ఉంటామని, ఇప్పటికే తమ పార్టీ మేనిఫెస్టో స్పష్టమైన ప్రతిపాదనలతో ముందుకు వస్తుందన్నారు. టిటిడి బోర్డులో రాజకీయనాయకులుగాక మఠాధిపతులు, పీఠాధిపతులకు అవకాశం ఇస్తామని తెలిపారు. అందుకు అనుగుణంగా చట్టంలో మార్పు తీసుకు వస్తామన్నారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న మా పార్టీలో యువతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరినీ కలుపుకుని వెళ్ళేలా తమ పార్టీ పనిచేస్తుందని అన్నారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. తిరుపతిలో గురువారం ఉదయం మీడియాప్రతినిధుల సమావేశంలో మరో ఐదు ప్రతిపాదనలు వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడటంతో బాటు ప్రభుత్వం, ప్రతిపక్షాలపై నిర్మాణాత్మక విమర్శలు చేస్తామని చెప్పారు. ఆలయాల్లో అర్చకులు కొందరికి తీర్థం ఇస్తే తాగకుండా వేళ్ల సందుల్లోంచి కిందకు వదిలేస్తారని, తాగినట్లు నటించడమే వారు పాటించే సెక్యులరిజం అంటూ వ్యాఖ్యానించారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వ్యవహారంపై స్పందిస్తూ వైసిపి ప్రభుత్వ హయాంలో లడ్డూ తయారీ విధానంలో లోపాలు, అక్రమాలు జరిగి ఉండవచ్చని అంగీకరించారు. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందన్న ఆరోపణలను మాత్రం ఖండించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం తిరుమల ప్రక్షాళన ఏమి చేశారనేది వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. పరకామణి వ్యవహారంలో కీలక సాక్షి అనుమానాస్పదంగా మృతి చెందినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని రాజకీ యాలకు వేదికగామార్చడం సరికాదని వ్యాఖ్యా నించారు. తిరుపతి క్షేత్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయడంతో బాటు, ప్రపంచస్థాయి హిందూ ధార్మిక సంస్థను తిరుపతిలో నెలకొల్పుతామని విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు.

## లాటరీ పద్ధతిలో మద్యం షాపులు : కలెక్టర్




తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 8 ప్రభాతవార్త :
లాటరీ పద్ధతిలో మద్యం షాపులను మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. తిరుపతి జిల్లా లోని 49 మద్యం షాపుల మంజూరు కొరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. 29 మద్యం షాపులకు గాను 161 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తులు రాబడిన 29 మద్యం షాపుల లాటరీ విధానంలో ఎంపిక ప్రక్రియ గురువారం జిల్లా కలెక్టరేట్ బిబ్లాక్ నందు గల సమావేశ మందిరం లో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మద్యం షాపులను లాటరీ విధానంలో ఎంపిక చేసి, ప్రొవిజనల్ లైసెన్స్ మంజూరు చేయడం జరిగింది. ఈ ప్రక్రియ ద్వారా దరఖాస్తు రుసుము రూపంలో రూ.4 కోట్ల 83 లక్షలు , ప్రాసెస్సింగ్ ఫీజు రూపంలో ఒక లక్ష అరవై ఒక్క వేల రూపాయలు ప్రభుత్వ ఆదాయం వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారి కే మల్లేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## సుభిక్షంగా రైతన్నలు .. శాస్త్రసోక్తంగా వరుణయాగం

### ఎంఎల్‌ఏ పులివర్తి నాని



చంద్రగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:
రైతన్నలు సుభిక్షంగా వుండాలనే సంకల్పంతో వరుణయాగం నిర్వహించినట్లు ఎంఎల్‌ఏ పులివర్తి నాని తెలిపారు. స్థానిక శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో గురువారం ఆయన శాస్త్రోక్తంగా వరుణయాగం జరిపించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎంఎల్ఏకి ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సూరి స్వామి వేద మంత్రోచ్చాణల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. యాగం అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతన్నలు సుభిక్షంగా వుండాలనే ఆకాంక్షతో వరుణయాగం చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారి ప్రార్ధించారు.

**అమ్మవారి నవరాత్రి ఉత్సవాలకు పోస్టర్ల ఆవిష్కరణ**

చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారి దేవీనవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఎంఎల్‌ఏ చేతులమీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 11 నుండి 20 వరకు అమ్మవారి దేవీనవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించతలపెట్టారు. ప్రచారం నిమిత్తం ముద్రించిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు.

## పుత్తూరులో సబ్‌జైలు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

### హోమ్ మంత్రికి విజయ్‌బాబు వినతి



పుత్తూరు, అక్టోబరు 8 ప్రభాతవార్త :
పుత్తూరులో సబ్ జైలు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని హోమ్ మంత్రి వంగలపూడి అనితను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు కోరారు. ఈ విషయమై అమరావతిలో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. గతేడాది డిసెంబరు 22వ తేదీన ఇదే విషయమై ఆమెకు వినతిపత్రం ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. పుత్తూరు మండలంలో నందిమంగళం రెవెన్యూ లెక్క దాఖలాలో 2011వ సంవత్సరంలో సబ్ జైలు నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం 2 ఎకరాల స్థలం కేటాయించిందని తెలిపారు. సుమారు 5 కోట్ల రూపాయలతో జైలు భవనాన్ని నిర్మించాలనుకున్నప్పటికీ ప్రాథమిక దశలోనే పనులు నిలిచిపోయాయన్నారు. పుత్తూరులో జైలు లేకపోవడం వల్ల ఖైదీలను సుమారు 70 కిలోమీటర్ల దూరంలోని శ్రీకాళహస్తి, సత్యవేడు, చిత్తూరు జైళ్లకు పంపిస్తున్నారని, దీని వల్ల ఖైదీల బంధువులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పుత్తూరులో 3 కోర్టులు, నగరిలో కోర్టులున్నందున పుత్తూరు పట్టణంలో సబ్ జైలు నిర్మిస్తే బాగుంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన అభ్యర్థనకు హోమ్ మంత్రి సానుకూలంగా స్పందించారని వెంటనే జైలు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని విజయ్‌బాబు తెలిపారు.



# బాల్యవివాహాల అడ్డుకట్టకు సమిష్టి కృషి

## - కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపు

చిత్తూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త: బాల్య వివాహాల అడ్డుకట్టుకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. జడ్పీ సమావేశభవనంలో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ టీనేజ్ గర్భాల తీవ్రత, పర్యవసనాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ట్రైనీ కలెక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నివారించడానికి అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, 8, 9, 10 తరగతి విద్యార్థులతో పాటు 6వ తరగతి నుండి బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, చట్టపరమైన అంశాలు, సహాయం పొందే మార్గాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అలాగే స్వయం సహాయక సంఘ సమావేశాల అజెండాలో బాల్య వివాహాల నివారణ అంశం తప్పనిసరిగా చేర్చి మహిళల ద్వారా ప్రతి కుటుంబానికి ఈ సందేశం చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించి నమోదవుతున్న కేసులపై పర్యవేక్షణతో పాటు సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాల కట్టడిలో పోలీసుల పాత్ర కీలకమని, చట్టంను ఉల్లంఘించే కుటుంబాలు, నిర్వాహకులు, సంబంధిత వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. టెన్త్ అనంతరం విద్యార్థుల డ్రాప్ అవుట్ల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, చదువు మానేసే బాలికలను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా బాల్య వివాహాల వైపు వెళ్ళకుండా చూడవచ్చునన్నారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏడాది 17 సంవత్సరాలకు ముందే బాలికలు వధువులు అవుతున్నారని ఓ సర్వే వెల్లడించిందన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే వారికి రెండేళ్ళ వరకు కఠిన కారాగార శిక్ష పడుతుందన్నారు. ఈ నేరాలకు బెయిలు సైతం వుండదన్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ టీనేజ్ గర్భధారణలను నియంత్రించడానికి అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణల వల్ల కలిసే సామాజిక, మానసిక, ఆరోగ్యపరమైన దుష్పరిణామాలపై గ్రామ స్థాయి నుండి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 12,045 మంది గర్భిణుల నమోదు జరుగగా, ఇందులో సుమారు 1,283 మంది టీనేజ్ గర్భిణీలు వున్నారని ఆరోగ్య శాఖ డేటా ద్వారా వెల్లడైందన్నారు. జిల్లాలోని కొన్ని పిహెచ్‌సిల పరిధిలో టీనేజ్ గర్భధారణలు అధికంగా నమోదు అవుతున్నాయని, ముఖ్యంగా మల్లానూరు, శాంతిపురం, రాళ్ళబూదుగూరు, మాజీనేపల్లి, కంగుంది, బైరెడ్డిపల్లి తదితర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో సిడిపిఓలు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, డబ్ల్యుసిడి సూపర్‌వైజర్లు, మున్సిపల్ కమీషనర్లు, సిడబ్ల్యుపిఓ, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ఏఐటీయూసీ ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్

రైల్వే కోడూరు అర్బన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతర ఆరోగ్య సేవలు అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ అనుబంధ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రైల్వేకోడూరు నియోజకవర్గ అధ్యక్షురాలు కామ్రేడ్ కుమారి, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రత్నమ్మ డిమాండ్ చేశారు. రైల్వేకోడూరులో గురువారం ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ రత్నమ్మ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆశా వర్కర్లు కీలకంగా పనిచేస్తున్నప్పటికీ, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ గౌరవ వేతనంతో అధిక పని భారం మోస్తూ విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఆశా వర్కర్లకు నెలకు కనీసం రూ.26,000 గౌరవ వేతనం చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలు, ఇతర బకాయిలను వెంటనే చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్, ప్రమాద బీమా వంటి సామాజిక భద్రతా సౌకర్యాలను కల్పించాలని కోరారు. అదేవిధంగా ఆశా వర్కర్లపై ఉన్న అదనపు పని భారాన్ని తగ్గించాలని, అదనపు పనులకు తగిన పారితోషికం చెల్లించాలని, సెలవులు, ప్రసూతి సెలవులు వంటి హక్కులు కల్పించాలని అన్నారు. విధి నిర్వహణకు అవసరమైన యూనిఫాం, సేఫ్టీ పరికరాలు, పని సామగ్రిని ప్రభుత్వం అందించాలని కోరారు. సీనియారిటీ ఆధారంగా ప్రోత్సాహకాలు, పదోన్నతి అవకాశాలు కల్పించడంతో పాటు ఆశా వర్కర్లపై అధికారుల ఒత్తిడిని తగ్గించి మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా జాతీయ పోషణ మాసోత్సవాలు

### ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి

పెనగలూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త



పెనగలూరు మండలం సిద్దవరం పంచాయతీ తిరుమలరాజుపేట అంగన్వాడీ కేంద్రంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం, ప్రాథమిక విద్య ఎంతో కీలకమని అన్నారు. దినసరి ఆహారంలో ప్రోటీన్స్, విటమిన్స్ కార్బోహైడ్రేట్స్, మినరల్స్ కలిగి ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు సమపాళ్లలో ఆహారంగా తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లల తల్లులకు సూచించారు. అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని పేర్కొన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు భారతి, విజయ భారతి, పుల్లమ్మ, శ్రీదేవి మరియు పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో ధ్వజారెడ్డి, శివసాయిలు

రైల్వే కోడూరు రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని అనంతరాజుపేట లక్ష్మీ నగర్‌లో గురువారం నిర్వహించిన గంగమ్మ జాతరలో రైల్వే కోడూర్ వైసీపీకి చెందిన రామిరెడ్డి ధ్వజారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తోట శివ సాయిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ ప్రజలందరిని చల్లగా చూడాలని గంగమ్మ తల్లి అంటూ మొక్కలు చెల్లించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చంద్రశేఖర్, ఆనాల చెంగల్ రెడ్డి, ఆర్వి రమణ, బత్తిన ఆనంద్, మైనారిటీ నాయకులు షేక్ షఫీ, కృష్ణారెడ్డి, సెట్టిగుంట షఫీ, ప్రసాద్, మణి, కోటి, శ్రీనివాసులు రెడ్డి, భూమా ప్రతాపరెడ్డి, కరీముల్లా, లక్ష్మీపతి మరియు వైసీపీకి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల సస్యశ్యామలమే నా లక్ష్యం

### ముక్కారూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలో నూతనంగా నిర్మించిన తారు రోడ్డును రూ 1.16 కోట్లతో గురువారం రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రైల్వే కోడూరు ప్రాంతానికి విరివిగా నిధులు ఇస్తూ రైల్వే కోడూరు అభివృద్ధిని ముందంజలో ఉంచాలని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంది అన్నారు. అదేవిధంగా ఐదు మండలాలలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి వసతులు, తారు రోడ్డు, సిమెంట్ రోడ్డు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారి అవసరతలను తీర్చడంలో ఎటువంటి రాజీలేని ప్రయాణం చేస్తున్నామని వారన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని కల్లబొల్లి మాటలు చెప్పే ప్రభుత్వానికి ప్రజలు రామ్ రామ్ పలికారని అన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల విలువచేసే రోడ్లను ప్రజలకు అంకితం చేశామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో టిడిపి నాయకులు పండేటి వెంకటరామరాజు, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, జనసేన నాయకులు గిద్దలూరు భాను, రాఘవరాజు పురం శివారెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ పోలి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల డీలర్లకు ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌పై శిక్షణ

రైల్వే కోడూరు రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త



రైల్వే కోడూరు డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లకు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వ్యవసాయ సహాయ సంచాలకులు ( ఇంచార్జ్) మల్లిక, వ్యవసాయ అధికారి పండుగోల సందీప్‌లు తెలిపారు. గురువారం కోడూరు వ్యవసాయ కార్యాలయంలో డీలర్లకు శిక్షణ కార్యక్రమాన్ని శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానంలో భాగంగా డిజిటల్ విధానంలో భాగంగా ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ను దేశవ్యాప్తంగా ఒకే విధంగా అమలు చేయనున్నట్లు వారు తెలియజేశారు. ఎరువుల విక్రయ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభంగా రైతులకు అనుకూలంగా నిర్వహించేందుకు ఈ యాప్ ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ వద్ద ఉన్న మొబైల్ ద్వారా ఎరువులను బుక్ చేసుకుని డీలర్ల వద్దకు వెళ్లి ఎరువులను పొందగలరు అని అన్నారు. రైతులు ఎరువులు పొందేందుకు అవసరమైన వివరాలు అనగా ఆధార్ కార్డు, రైతు ఐడి, మొబైల్ ఫోన్, భూమి సంబంధిత పత్రాలు కోడూరు డివిజన్ పరిధిలోని రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ డీఈవో ఇందిర

పెనగలూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త



పెనగలూరు ఏపీ మోడల్ స్కూల్ ను తిరుపతి డిప్యూటీ డీఈవో ఇందిర ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఎంఈవోలు గిరి వరదయ్య, సుబ్బ రాయుడు తెలిపారు. గురువారం పెనగలూరు మండలంలోని ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ పై వచ్చిన ఫిర్యాదును విచారించడానికి డిప్యూటీ డీఈవో వచ్చినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసిన విద్యార్థి తల్లిదండ్రులను విచారించి రాతపూర్వక నివేదికను తీసుకున్నట్లు పేర్కొన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సహజ బ్లెస్సి, మరియు పాఠశాల టీచర్ల నుంచి ఫిర్యాదు సంఘటనల ఆధారంగా రాతపూర్వక వివరణలు తీసుకున్నట్లు చెప్పారు. 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులను కలిసి, పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులలో క్రమశిక్షణ పెంచడంతో పాటు చక్కగా విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించినట్లు పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకము మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా పరిశీలించారాని తెలిపారు. బాలికల హాస్టల్ యొక్క వసతులు ఎలా ఉన్నాయో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోడూరు సుందర్ బాబు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణంతో గ్రామస్తులు కల సాకారం

### రూ.1.20 కోట్లతో నిర్మించిన తారురోడ్డు ప్రారంభం

చిట్వేలి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:



రహదారి నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న నగిరిపాడు గ్రామ ప్రజల కల సాకారమైందని స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. చిట్వేలి-కోడూరు ప్రధాన రహదారి నుంచి నగిరిపాడు వరకు రూ.1.20 కోట్లతో నిర్మించిన నూతన తారు రోడ్డును కూటమి నాయకులతో కలసి గురువారం వారు ప్రారంభించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నాబార్డు ఆర్ఐడిఎఫ్ నిధులతో ఈ రహదారి నిర్మాణం చేపట్టారు. నూతన రహదారితో గ్రామస్థులు, విద్యార్థులు, రైతుల రాకపోకలు సులభతరం కానున్నాయని పలువురు పేర్కొన్నారు. అత్యవసర వైద్య సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కూడా ఎంతో ప్రయోజనం కలగనుంది అన్నారు. రహదారి నిర్మాణంతో తమ దశాబ్దాల కల నెరవేరిందని నగిరిపాడు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు, తాతం శెట్టి నాగేంద్ర, విశ్వేశ్వర నాయుడు, బొప్పాయి గుండయ్య, లారీ సుబ్బరాయుడు, కాకర్ల నాగార్జున, గుత్తి నరసింహ, బాలు రామాంజనేయులు, పంచాయతీరాజ్ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

**చిత్తూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** మంగసముద్రంలోని కేంద్రీయ విద్యాలయంకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. మంగసముద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ పిల్లల మానసిక అభివృద్ధికి తోడ్పాటు కావడానికి ఒక మ్యూజిక్ టీచర్‌ను తాత్కాలికంగా నియమించుకోవాలని కలెక్టర్ ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. రానున్న విద్యాసంవత్సరంలో ఆరవ తరగతి ప్రవేశాలకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, పిల్లల మానసిక ఒత్తిడి తగ్గించడానికి మెంటల్ హెల్త్ కౌన్సిలర్ నియమించే వరకు సమగ్ర శిక్ష ద్వారా ఒక మెంటల్ కౌన్సిలర్ నియమించుకోవాలని ఆదేశించారు. ఎబిసిడి నుండి ఏఐ వరకు పిల్లలను కంప్యూటర్ నందు పరిజ్ఞానం పెంపొందించడానికి కంప్యూటర్ ల్యాబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిల్‌కుమార్, ఆర్‌కె మోడల్ స్కూల్ విద్యా సంస్థ నిర్వాహకులు ఆర్‌కె కోమల రవీంద్ర, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ జసింతా, అమరరాజా స్కూల్ సంగీతం టీచర్ ఉషారాణి, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, డిప్యుటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ డాక్టర్ శివనాయక్, ఎస్ఎస్ఎ పిఓ వెంకటరమణ, ఎస్ఇ మల్లికార్జున మూర్తి, ఆర్‌అండ్‌బి ఎస్ఇ సురేష్‌బాబు, పేరెంట్ మెంబర్ దామోదరం, అరుణ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం

**పెనుమూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపిపి వీరపల్లి హరిబాబునాయుడు అన్నారు. గురువారం మండలంలోని నంజరపల్లి గ్రామంలో రైతులకు ఆయన పట్టాదారుపాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరిబాబునాయుడు మాట్లాడుతూ నంజరపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో కొత్తగా రీ-సర్వే చేసిన భూములకు సంబంధించి 250 మంది రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ భూములకు ఇంకా ఎద్దైనా సవరణలు వున్న కూడా దానిపై సక్రమంగా రైతులందరికీ వారి భూమి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎంఎస్పీచే పోలింగ్ కేంద్రాలు పరిశీలన

రామకుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను గురువారం కుప్పం ఎఎస్పీ హేమంత్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సైలు మారెప్ప, నరేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతుల పొలాలు పరిశీలించిన జాయింట్ కలెక్టర్

బైరెడ్డిపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని కైగల్ సమీపంలో రైతుల వ్యవసాయ పొలాలను జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ గురువారం పరిశీలించారు. బెంగళూరు - చెన్నై జాతీయ రహదారి నిర్మాణంతో తమ పొలాల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందని రైతులు జిల్లా కలెక్టరుకు పిజిఆంఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో జాయింట్ కలెక్టర్ గురువారం కైగల్ చేరుకుని రైతులతో మాట్లాడారు. కైగల్ నుంచి కోటిరేపల్లి వెళ్లే దారిలో ఉన్న వంకపొరంబోకు స్థలంలో రోడ్డు నిర్మిస్తే బాగుంటుందని రైతులు జెసికి వివరించారు. విషయాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సమస్య పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని జె.సి. రైతులతో పేర్కొన్నారు.

## గర్భిణులకు పోషణ్ మా కార్యక్రమం

బైరెడ్డిపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని కమ్మనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓ అరుణశ్రీ అధ్వర్యంలో సూపర్‌వైజర్ మాధవిలత పోషణ్ మా కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్యం తదితరాలపై వివరించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం, ఉపాధ్యాయులు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం.

## మహిళా నాయకులు, కార్యకర్తలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

### - ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



చిత్తూరురూరల్, అక్టోబర్ 8 (ప్రభాతవార్త): మహిళా నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ఇందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. గురు వారం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన టిడిపి మహిళా సమావేశంలో పలువురు మహిళలు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళల సమస్యలు, అభిప్రాయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ రాయితీ రుణాలు, ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకొని వ్యాపారాల్లో రాణించాలని సూచించారు. ఆసక్తి వున్న మహిళలు ప్రణాళికలతో ముందుకు వస్తే చిత్తూరు- బెంగళూరు హైవేపై దుకాణాల ఏర్పాటుకు సహకరిస్తామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మహిళలు సిద్ధం కావాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను వివరించాలని సూచించారు. సమావేశంలో సికె లావణ్య, దీపశ్రీ, కుమారి, సుమతి, నగర టిడిపి అధ్యక్షుడు వరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పచ్చయప్ప, నగర మహిళా అధ్యక్షురాలు నళిని, వరలక్ష్మీ, అనురాధ, సబిత, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## స్టాపింగ్‌లో బస్సులు ఆపక ప్రయాణికుల ఇబ్బందులు

పూతలపట్టు, అక్టోబర్ 8 ప్రభాతవార్త




మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్ణయించిన బస్సు స్టాపింగ్‌ల వద్ద బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా పాకాల-చిత్తూరు మార్గంలో నడిచే బస్సులు కొన్ని స్టాపింగ్‌ల వద్ద ఆగకుండా వెళ్లిపోతుండటంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. స్టాపింగ్‌లో బస్సు కోసం వేచి చూసే ప్రయాణికులు బస్సు ఆగకపోవడంతో తదుపరి బస్సు కోసం ఎక్కువసేపు నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పనులపై చిత్తూరు, పాకాల ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ సమస్య మరింత ఇబ్బంది కరంగా మారుతోంది. అధికారులు స్పందించి పాకాల-చిత్తూరు మార్గంలో నిర్ణయించిన అన్ని స్టాపింగ్‌ల వద్ద బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్సుల రాకపోకలపై పర్యవేక్షణ పెంచాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సచివాలయ సిబ్బంది సెలవులపై సమన్వయం కరువు

### - ఉన్నతాధికారులకు సమాచారం లేకుండానే సెలవులు

పూతలపట్టు, అక్టోబర్ 8, ప్రభాతవార్త




మండల పరిధిలోని, వీఆర్వోలు, సర్వేయర్ల విధుల నిర్వహణలో సమన్వయం లోపిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెలవులకు వెళ్లే సమయంలో ఉన్నతాధికారులకు ముందస్తు సమాచారం అందకపోవడంతో ప్రజలకు అవసరమైన సేవలు, అధికారిక పనులపై ప్రభావం పడుతోందని పలువురు పేర్కొంటున్నారు. వీఆర్వోలు సర్వేర్లు సెలవుల విషయం సంబంధిత సెక్రటరీ స్థాయిలోనే ఉండిపోతుండటంతో, ఉన్నతాధికారులకు సకాలంలో సమాచారం అందడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏ విఆర్ఓ ఏ సర్వేర్ ఎప్పుడు సెలవులో ఉంటారనే సమాచారం ముందుగా తెలియకపోవడంతో ఉన్నత అధికారులకు కూడా విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. భూ సమస్యలు, రెవెన్యూ సేవలు, సర్వేలు తదితర పనుల కోసం ప్రజలు కార్యాలయాలను ఆశ్రయించే సమయంలో సంబంధిత సిబ్బంది అందుబాటులో లేకపోతే పనులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీనివల్ల ప్రజలు పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు సిబ్బంది సెలవులు, విధుల హాజరు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై స్పష్టమైన పర్యవేక్షణ చేపట్టి, సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా సమన్వయ వ్యవస్థను పటిష్ఠం చేస్తే ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

## అంబేద్కర్ భవన్ చుట్టూ పారిశుద్ధ్య పనులు

కుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



కుప్పం పట్టణ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ చుట్టూ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు కార్మికులచేత పారిశుద్ధ్య పనులుచేయించి పిచ్చి మొక్కలు తొలగింపజేశారు. ఇటీవల పలువురు దళిత నాయకులు కమీషనర్‌ను కలసి అంబేద్కర్ భవనం వద్ద ఉన్న దుస్థితిని వివరించారు. దీంతో కమీషనర్ స్పందించి పారిశుద్ధ్య పనులు చేయించారు. కాగా అంబేద్కర్ భవన్ వద్ద విద్యుత్ వసతి, భవనంలో మౌలిక వసతులు సైతం కల్పించాలని దళిత నేతలు పేర్కొన్నారు.

## డ్వాక్రా మహిళలకు నాటుకోళ్లు పంపిణీ

శాంతిపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని రాళ్లబూదుగూరు వెలుగు కార్యాలయంలో గురువారం డ్వాక్రా మహిళలకు మనకోడి - మన వెలుగు సంఘం కార్యక్రమంలో భాగంగా నాటుకోళ్లను పంపిణీ చేశారు. రెస్కో డైరెక్టర్ బసవరాజు ఈసందర్భంగా మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళల అభ్యున్నతికి చర్యలు చేపట్టారన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందేలా కృషి చేస్తునా న్నరన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు పటిష్ట బందోబస్తు : ఎఎస్పీ హేమంత్

శాంతిపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలని కుప్పం ఎఎస్పీ బి.హేమంత్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం శాంతిపురంమండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎఎస్పీ పరిశీలించారు. ఈసందర్భంగాన ఏర్పాట్లు, రాకపోకల మార్గాలు, వాహనాల పార్కింగ్ వంటి అంశాలు పరిశీలించారు. ఈసందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందకుండా స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, పోలీసు, సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు, శాంతిభద్రతల పరిరక్షణ, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా వ ంటి అంశాలపై చర్చించి తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సై నరేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నేతలు జనార్ధనరెడ్డి, ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వన్యప్రాణి వారోత్సవాలు

రామకుప్పం, అక్టోబర్ 8 ప్రభాతవార్త



మండలంలోని ననియాల ఎకో టూరిజం కేంద్రంలో వన్యప్రాణి వారోత్సవాలను అటవీ అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా పచ్చారమాకులపల్లి విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ, అడవుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ హరికుమార్, ఎఫ్‌బిఓలు బాలనరసింహులు, నిరంజన్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## భవితా కేంద్రంలో ఘనంగా... డిస్లెక్సియా అవగాహన సదస్సు



సూళ్లూరుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని భవితా కేంద్రంలో డిస్లెక్సియా అవగాహన కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మండల స్థాయి వాకథాన్ చేపట్టి డిస్లెక్సియాపై ప్రజలకు, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి సునీల మాట్లాడుతూ డిస్లెక్సియా ఉన్న పిల్లలను ఏమాత్రం అవరోధంగా చూడకూడదని, వారికి మనవంతు పూర్తి మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పిల్లలకు నేర్చుకునే ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ వహించి నిమగ్నం చేయాలని, వారిపై ఎలాంటి ప్రతికూల లేబులింగ్ వేయకూడదని తల్లిదండ్రులకు స్పష్టంగా వివరించారు. ఆప్యాయత, సరైన శిక్షణతో వారిని సమాజంలో భాగస్వాములను చేయవచ్చని తెలిపారు. అనంతరం భవితా కేంద్ర ఉపాధ్యాయురాలు విటి భార్గవి మాట్లాడుతూ డిస్లెక్సియా లక్షణాలు ఉన్న పిల్లలను ఎలా గుర్తించాలి, వారికి ఇంట్లో, పాఠశాలలో అందించాల్సిన సూచనలు, మెలకువల గురించి తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, భవితా కేంద్ర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ చెంగాళమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రుల శోభ



సూళ్లూరుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త : తెలుగు, తమిళ భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీచెంగాల మాత పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రుల శోభ నెలకొంది. తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా దేవస్థానాన్ని రంగు రంగు విద్యుత్ దీపాలతో శోభయానమనంగా అలంకరించారు. అమ్మణ్ణి ప్రతిరూపంతో కూడిన విద్యుత్ ఆర్చీలు, వివిధ దేవుళ్ళ ప్రతిరూపాలతో దేవస్థానానికి వచ్చే మార్గంలో ఇరువైపులాభారీ ఆర్చిలను ఏర్పాటు చేశారు. ఇంకా శరన్నవరాత్రులకు రెండు రోజులు ఉండగానే ముందుగా శరన్నవ శోభను తీసుకువచ్చేందుకు నిర్వాహకులు విశేష కృషి చేస్తున్నారు. అక్టోబర్ 11వ తేదీ నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభమై 20వ తేదీ వరకు కొనసాగుతాయి. శరన్నవ రాత్రుల్లో భాగంగా ప్రతినిత్యం చండీయాగం, ప్రత్యేక అలంకారాలతో శ్రీ చెంగాళ మాత పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనం ఇవ్వనున్నది.

# సూళ్ళూరుపేట డివిజన్

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాల్లో పరిశుభ్రత పనులు



సూళ్లూరుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త : విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ ఫార్మర్ల పరిసర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లు మరియు ఇతర అవరోధాలను తొలగించి శుభ్రపరిచే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నివారించడం, విద్యుత్ పరికరాల భద్రతను పెంపొందించడం, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఇందులో భాగంగానే ఈ పరిశుభ్రత కార్యక్రమాలను పట్టణం మొత్తం మీద చేపట్టడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈఈ కె. సుబ్రహ్మణ్యంఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## ఆరోగ్యశ్రీ అవకతవకలతో డాక్టర్లకు సంబంధం లేదు!

**-వైకాపా హయాంలో నియమించిన ఉద్యోగి నిర్వాకం**



శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఎన్‌టిఆర్ ఆరోగ్యశ్రీ పథకం నిధుల దుర్వినియోగం,అవకతవకలకు సంబంధించి డాక్టర్లు, సిబ్బందికి సంబంధం లేదని అది గత వైకాపా ప్రభుత్వంలో నియమించిన ఓ కంప్యూటర్ ఆపరేటర్ నిర్వాకం అని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు. గురువారం ఆయన ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి పలు ప్రణాళికలను పరిశీలించారు. ఇటీవల చర్చనీయాంశ మైన ఆరోగ్య శ్రీ నిధుల దుర్వినియోగానికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ ఈ కుంభకోణానికి డాక్టర్లకు సంబంధం లేదని అంతా గత వైకాపా ప్రభుత్వ మాయ అని వివరించారు.

**వైకాపా ఉద్యోగి నిర్వాకం:**

గత ప్రభుత్వ హయాంలో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్‌గా లక్ష్మీ ప్రసన్న అనే ఉద్యోగిని నియమించారని ఆమె సారథ్యంలో ఆరోగ్యశ్రీ బిల్లులను తనకు అనుకూలంగా మళ్లించుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయటంతో విజయవాడ నుండి స్పెషల్ ఆడిట్ కమిటీ విచారణ జరిపిందన్నారు. ఇందులో డాక్టర్లు, సిబ్బంది పాత్ర ఏమీ లేదని తేలిందన్నారు. అయితే ఆడిట్ బృందం రెండు రోజులు రికార్డులను జల్లెడ పట్టింది. చివరకు రూ.72 లక్షల గోల్‌మాల్ జరిగినట్లు అధికారికంగా నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని ఎంఎల్‌ఏ స్పష్టం చేసారు. విషయం బయటపడగానే అధికారులు అప్రమత్తమయ్యారని తమ పరిధిలో చట్టప్రకారం చేయాల్సిన నిర్ణయాలను తీసుకున్నారన్నారు. ఇప్పటికే నిందితురాలి నుండి రూ.22 లక్షలు రికవరీ చేశారని మిగిలిన రూ.50 లక్షల కోసం శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారన్నారు. టూటౌన్ సిఐ నాగరాజు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కుంభకోణంలో ఇంకా ఎవరెవరి హస్తం ఉంది? పైస్థాయి అధికారుల అండదండలు ఉన్నాయా? అనే కోణంలో కూడా విచారణ సాగుతోందని సుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు.

## పీఎం సూర్యఘర్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి



సూళ్లూరుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త : పీఎం సూర్య ఘర్ పథకాలను విద్యుత్ వినియోగదారులు దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.శేఖర్ సూచించారు. గురువారం స్థానిక కార్యాలయంలో పీఎం సూర్యఘర్ పథకం గురించి విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ శేఖర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా రాయితీపై సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారుఈ పథకం ద్వారా విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. వినియోగదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పూర్తి వివరాల కోసం విద్యుత్ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్స్ జూనియర్ ఇంజనీర్స్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీరకుప్పం ఎస్సీకాలనీలో తాగునీటి కష్టాలు

**-15 రోజులుగా నీటిసరఫరా లేక ప్రజల అవస్థలు**
**-ఖాళీ బిందెలతో సచివాలయం ఎదుట మహిళలు ధర్నా**



నాగలాపురం, అక్టోబరు 8 ప్రభాతవార్త: తాగునీటి కోసం ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. నాగలాపురం మండలం బీరకుప్పం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత 15 రోజులుగా తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో బోర్లు పనిచేయకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. రోజువారి అవసరాలకు కూడా నీరు అందకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు తెలిపారు. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది కుటుంబాలు ఇతర ప్రాంతాల్లోని నీటి వనరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అధికారులకు చెప్పినా ఫలితం లేదంటూ ఆవేదన తాగునీటి సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినట్లు కాలనీ వాసులు తెలిపారు. అయితే పంచాయతీలో అవసరమైన మేరకు నిధులు అందుబాటులో లేవని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. రోజులు గడుస్తున్నా తాగునీటి సమస్య పరిష్కారంకాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. గ్రామసభలో తీర్మానం చేసినా గత ఆగస్టు 10న బీరకుప్పం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలోస్థానిక ప్రజలు తాగునీటి సమస్యను ప్రధానంగా ప్రస్తావించారు. కాలనీలో పని చేయకుండా ఉన్నబోర్లను మరమ్మతులు చేసి ప్రజలకు నిరంతరంగా తాగునీరు అందించాలని గ్రామసభలో చర్చించితీర్మానం చేసినట్లు కాలనీవాసులు తెలిపారు. అయితే గ్రామసభలో తీర్మానం చేసి రెండు నెలలు గడిచినా బోర్ల మరమ్మతులు చేపట్టకపోవడంతో సమస్య అలాగే కొనసాగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఖాళీ బిందెలతో సచివాలయం ఎదుట ధర్నా**

తాగునీటి సమస్యపై ఎన్ని సార్లు విన్నవించినా పరిష్కారం లేకపోవడంతో కాలనీ మహిళలు ఇక చేసేదేమీ లేక ఖాళీ బిందెలతో చేతబట్టుకుని గ్రామ సచివాలయంఎదుట ధర్నాకు దిగారు. తాగునీరు అందించాలంటూ నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. తమకు వెంటనే తాగునీటిసౌకర్యం కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. చిన్న పిల్లలు వృద్ధులు ఉన్నారని నీటి కోసం ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. విషయం తెలుసుకున్న గ్రామ ప్రత్యేకాధికారిగా ఉన్న ఎంఈవో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న మహిళలు, కాలనీ వాసులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి వివరించారు. అధికారి హామీ ఇవ్వడంతో మహిళలు, కాలనీ వాసులు ధర్నాను విరమించారు. తాగునీటి సమస్య తరచూ పునరావృతం కాకుండా శాశ్వతపరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## నేడు అదనపు రైల్వే టికెట్ కౌంటర్ ప్రారంభం

**- స్పందించిన రైల్వే అధికారులు**



సూళ్ళూరుపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త: సదరన్ రైల్వే అధికారులు ఎట్టకేలకు స్పందించారు. రైల్వే స్టేషన్‌కు తూర్పు వైపునున్న అదనపు టికెట్ కౌంటర్‌ను ప్రారంభించేందుకుశ్రీకారం చుట్టారు. దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ సుబ్బారావు బుధవారం సూళ్లూరుపేట రైల్వే స్టేషన్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేటలోని రైల్వే యూజర్స్ అసోసియేషన్ వారు రైల్వే స్టేషన్లో మౌలిక సదుపాయాలు కల్పనపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ తూర్పు వైపున అదనపు టికెట్ కౌంటర్ ఆవశ్యకతను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్ సుబ్బారావు స్థానిక రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో శుక్రవారం ఉదయం 5 గంటల 30 నిమిషాలకు ప్రారంభించ నున్నారు. తూర్పు వైపు నుంచి వచ్చే రైల్వే ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటే భవిష్యత్తులో ఈ అదనపు టికెట్ కౌంటర్‌ను మూసి వేసే ప్రయత్నాలను అడ్డుకోవచ్చు.

## రౌడీయిజంపై ఉక్కుపాదం : ఎస్‌డిపిఓ



శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పోలీసు సబ్‌డివిజన్ నూతన ఎస్‌డిపిఓగా బి.పావని గురువారం బాధ్యతలు స్వీకరించారు. టెంపుల్ టౌన్‌కు మొదటి మహిళా ఎస్‌డిపిఓగా పావని నియమించారు. శాఖా పరంగా మంచి అధికారిగా పేరున్న పావని పుణ్యక్షేత్రంలో నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాగే ప్రాంతానికి నియమించారు.గతంలో ఇక్కడ సిఐగా మహిళ పని చేసారు.ఆమె పని చేసినపుడు ఆలయంలో అవినీతి, అక్రమాలపై పంజా విసిరారు. మూడేళ్ళ తరువాత ఎస్‌డిపిఓగా మహిళా అధికారి బాధ్యతలు స్వీకరించారు. ఉదయం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన పావని తరువాత జిల్లా ఎస్పిని కలవటానికి వెళ్ళారు. ఆమెకు డివిజన్‌లోని సిఐలు,ఎస్ఐలు,సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తిలాంటి పుణ్యక్షేత్రంలో పని చేసే అవకాశం కల్పించటం తన పూర్వ జన్మసుకృతం అన్నారు. తన డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దొంగతనాలను అరికట్టడం ముఖ్యంగా రౌడీయిజాన్ని తుదముట్టించటం అసాంఘీక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసులను స్నేహితులుగా భావించి ఆశ్రయించాలని తాము ఏ విజయం సాధించాలన్నా ప్రజల సహకారం కావాలన్నారు.

## రవిరాజులకు ఘన సన్మానం




పుత్తూరు, అక్టోబరు 8 ప్రభాతవార్త : ఇంటర్నేషనల్ అంబాసిడర్ అవార్డు గ్రహీత డాక్టర్ పాతపాటి రవిరాజు, డాక్టరేట్ అవార్డు గ్రహీత కోనేటి రవిరాజుకు గురువారం పుత్తూరులో ఘన సన్మానం జరిగింది. ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వీరిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, పేద విద్యార్థులకు సహాయం తదితర సేవలకు గాను ఢిల్లీకి చెందిన ప్లానింగ్ కమిషన్ ఆఫ్ ఇండియా ద్వారా సాహిత్య సేవ అవార్డు కౌన్సిల్ వీరికి అవార్డులను ప్రకటించింది. ప్రస్తుతం వీరిరువురూ వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్ష, కార్యదర్శులుగా కొనసాగుతున్నారు. సన్మాన కార్యక్రమంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.బాబు, కార్యదర్శి హెచ్.రామ్మోహన్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ కె.చంద్రబాబు, కోశాధికారి ఆర్.రమేష్, అల్లూరి సీతారామరాజు వాకర్స్ అసోసియేషన్ కార్వేటినగరం అధ్యక్షుడు నడింపల్లి యువరాజు, సభ్యులు వెంకటేష్, చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వానపాముల పెంపకం

**- వానపాములు ద్వారా సేంద్రీయ ఎరువు తయారీ**



దొరవారిసత్రం, అక్టోబర్ 8 ప్రభాతవార్త: మండలం గురువారం అక్కరపాక గ్రామ పంచాయతీలోని కృష్ణాపురం గ్రామంలోని ఎస్‌డబ్ల్యూపిసి నందు గురువారం మండల ఎంపీడీవో గోవర్ధన్ ఆధ్వర్యంలో వర్మీ వాన పాములను తొట్టిలో వదలడం జరిగింది, వర్మీ తయారీకి 40 రోజులు పెంపకం ద్వారా సేంద్రియ ఎరువు తయారీకి ఉపయోగపడు తుందని ఎంపీడీవో గోవర్ధన్ తెలిపారు. వానపాముల పెంపకంలో పలు సూచనలను స్వచ్ఛ రాయబారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పంచాయతీ సెక్రటరీ అరుణ్ రుత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## పాసు పుస్తకాల పంపిణీ



దొరవారిసత్రం, అక్టోబర్ 8 ప్రభాతవార్త : మండల పరిధిలోని సింగనాలతూరు గ్రామ పంచాయతీ నందు రీ సర్వే పేస్ 3 పాసు పుస్తకాల పంపిణీ మండలంలోని సింగనాలతూరు గ్రామంలోను సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెల విజయశ్రీ ఆధ్వర్యంలో ప్రభుత్వ రాజ ముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలు సుమారు 623 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించామని సంతోషంగా ఉందని తెలిపారు. 2.0 రీ సర్వేలో భాగంగా ఈ నియోజకవర్గంలో పేద రైతులకు ప్రభుత్వం ద్వారా రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ఉచిత పాసు పుస్తకాల పంపిణీ జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో రాజేందర్, స్థానిక టిడిపి లీడర్లు రైతులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుత్తూరులో వైసిపి సత్తా చాటండి

**క్యాడర్‌కు రోజా నిర్ధేశం**




పుత్తూరు, అక్టోబరు 8 ప్రభాతవార్త : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పుత్తూరు రూరల్ మండలంలో వైసిపి అభ్యర్ధులను గెలిపించడం ద్వారా వైసిపి సత్తా చాటాలని పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా క్యాడర్‌కు దిశా, నిర్దేశం చేశారు. గురువారం నగరి పట్టణంలోని తన కార్యాలయంలో పుత్తూరు రూరల్ మండలంలోని 13 పంచాయతీలకు చెందిన క్యాడర్‌తో సమావేశం నిర్వహించి వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎన్నికలను దృష్టిలో వుంచుకుని ప్రతి పంచాయతీలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలు పూర్తి స్థాయిలో అమలు కాలేదని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రజలకు అందుబాటులో వుండాలని తెలిపారు. సమావేశంలో 13 పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణపురంలో దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త : తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని 3వ వార్డు నారాయణపురం ప్రాంతంలో దీర్ఘకాలంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ఆధ్వర్యంలో సమగ్ర చర్యలు చేపడుతున్నారు. నారాయణపురం లోని ఖాళీ స్థలంలో మురుగునీరు, వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి, స్థానిక ప్రజలు చాలాకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్థానిక ప్రజల నుంచి పలుమార్లు ఫిర్యాదులు అందడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు ప్రారంభించారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీ కాలువల్లో నీరు సజావుగా ప్రవహించేలా కాలువల్లో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారాన్ని తొలగించడం అత్యవసరంగా చేపట్టబడుతోంది. అయితే డ్రైనేజీ కాలువలపై అనధికారికంగా ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలు, అల్పాహార దుకాణాలు, మటన్ మార్కెట్ తదితర వ్యాపార కార్యకలాపాల కారణంగా కాలువల్లోకి చేరి పూడిక, మురుగును తొలగించేందుకు అవకాశం లేకుండా పోయింది. ఫలితంగా వర్షపు నీరు, మురుగునీరు కాలువల్లో సజావుగా ప్రవహించకుండా సమీపంలోని ఖాళీ స్థలాల్లోకి చేరి నిలిచిపోతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సంబంధిత వ్యాపారులతో అధికారులు సంప్రదించి, వారి సహకారంతో టౌన్ ప్లానింగ్ మరియు పోలీసు శాఖల సమన్వయంతో డ్రైనేజీ కాలువలపై ఉన్న అనధికారిక ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఇంచార్జి డిసిపీ మూర్తి, ఏసీపీ పార్వతి ప్రియ తదితరులు ఉన్నారు

## 9వ జాతీయ పోషణ మహోత్సవం



తడ, అక్టోబర్ 8 ప్రభాతవార్త : సెప్టెంబర్ 9వ తేదీ నుండి అక్టోబర్ 8 తేదీ వరకు నిర్వహించిన 9వ జాతీయ పౌష్టికాహార మహో త్సవం కార్యక్రమం గురువారంతో ముగిశాయి కొండూరు సెక్టార్ పరిధిలోని ఎన్ ఎమ్ కండ్రిగ అంగన్వాడి కేంద్రమునందు పౌష్టికాహార మహోత్సవం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లల తల్లులకు పౌష్టికాహారం పై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు ఆరోగ్యకరమైన అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సమతుల్యమైన పోషక విలువల కలిగిన ఆహారాన్ని పిల్లలకు గర్భవతులకు బాలింతలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లల తల్లులకు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరునికి శాస్త్రోక్తంగా పవిత్ర విసర్జన



వడమాలపేట, అక్టోబరు 8 ప్రభాతవార్త: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా గురువారం పవిత్ర విసర్జన కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, అర్చన నిర్వహించారు. ఉదయం 8 నుంచి యాగశాల వైదిక కార్యక్రమాలు, 10 నుంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై కొలువుదీరి ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర విసర్జన, కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమార ఆచార్యులు, రమణాచార్యులు, వేదపండితులు, టీటీడీ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగ రైతు వినూత్న నిరసన

పెనగలూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త: రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో పేదలకు న్యాయం జరగడం లేదని నారాయణ నెల్లూరు గ్రామానికి చెందిన దివ్యాంగ రైతు అనంతగారి చిదంబరం వాల్ పోస్టర్లు విడుదల చేసి ప్రభుత్వ కార్యాలయాల గోడలకు అంటించి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తన భూమి సమస్యను పరిష్కారం చేయాలని అన్నమయ్య జిల్లా, తిరుపతి జిల్లా కలెక్టర్ లకు పలుమార్లు పిర్యాదు చేసినట్లు వాల్ పోస్టర్‌లో పేర్కొన్నారు. జిల్లా అధికారులు సమస్యను పరిష్కారం చేయాలని చెప్పిన పెనగలూరు తహసీల్దార్ కార్యాలయంలో మాత్రం పట్టించు కోవడం లేదన్నారు. పెనగలూరు తహసీల్దార్ న్యాయం చేయక పోగా కనీసం అందుడననే కనికరం కూడా లేకుండా నన్ను పోలీసులుతో తహసీల్దార్ కార్యాలయం నుంచి బయటకు నెట్టించారాని ఆరోపణలు చేస్తూ వాల్ పోస్టర్ విడుదల చేసారు. సమస్య ఉన్నప్పుడు పరిష్కారం ఎందుకు లేదో రెవెన్యూ అధికారులు చెప్పడం లేదన్నారు. తన భూ సమస్యను పరిష్కారం చేయాలని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి పెనగలూరు తహసీల్దార్‌కు చెప్పారని, కానీ వారి మాటలు కూడా రెవెన్యూ అధికారులు ఏ మాత్రం లెక్కచేయడం లేదన్నారు. జిల్లా కలెక్టర్‌లు, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు చెప్పినా పెనగలూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎందుకు పనులు చేయడం లేదో అర్ధం కానీ పరిస్థితి ఈ అందుడికి ఏర్పడిందని ఆయన తన ఆవేదనను వాల్ పోస్టర్ రూపంలో విడుదల చేసి మండల ప్రభుత్వ కార్యాలయాల వద్ద అంటించారు.

## పోలీస్ కస్టడీకి ఏఎస్ఆర్

పెళ్లకూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త: మండలంలోని చిల్లకూరు వడ్డీ పాలెం వద్ద ఇటీవల జరిగిన ఒలిపి. బాలయ్య మృతి కేసులో నిందితుడుగా ఉన్న వైయస్సార్సీపి నాయకుడు మాజీ ఎన్డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిని నెల్లూరు సబ్ జైల్ నుంచి గురువారం పెళ్లకూరు పోలీసులు రెండు రోజుల విచారణ నిమిత్తం పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. సత్యనారాయణ రెడ్డితో పాటు నిందితులుగా ఉన్న ఎం.చంద్ర, ఎం.భాస్కర్‌ను కూడా పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డిని పెళ్లకూరు పోలీస్ స్టేషన్ తరలిస్తున్నారన్న సమాచారంతో సత్యనారాయణ రెడ్డి అభిమానులు వైయస్సార్సీపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పెళ్లకూరు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు.

**ప్రకటన**

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మెస్సర్స్ అపోలో టైర్స్ లిమిటెడ్, కొత్త పారిశ్రామిక షెడ్ల నిర్మాణం కోసం, మొత్తం 256.63 ఎకరాల (103.85 హెక్టార్ల) విస్తీర్ణంలో 46519.21 చదరపు మీటర్ల నిర్మాణ ప్రాంతంలో (ఇప్పటికే ఉన్న 2,12,755 చదరపు మీటర్ల మరియు ప్రతిపాదిత 2,21,595 చదరపు మీటర్ల) విస్తీర్ణంలో నిర్మించబడుతుది. చిన్నపండూరు గ్రామం, వరదయ్యపాలెం మండలం, తిరుపతి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, పర్యావరణ అనుమతులు యొక్క ఆర్డర్ నెం. SEIAA/AP/INFRA2/EC/TR/08/2026/2881/296.28&6, తేది 01/10/2026న SEIAA, ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతులు పొంది యున్నారు. ఆ ప్రతులు పరివేష్ పోర్టల్, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ (MoEF & CC), వెబ్‌సైట్ నందు లభించును.

**ఇట్లు : మెస్సర్స్ అపోలో టైర్స్ లిమిటెడ్**

# శ్రీకాళహస్తి డివిజన్

## డిస్లెక్సీయా వ్యాధి కాదు...అభ్యన లోపం

బుచ్చినాయుడుకండ్రిగ, అక్టోబర్ 8 ప్రభాతవార్త: డిస్లెక్సీయా వ్యాధికాదు అభ్యన లోపం అని ఎంఇఒ రవీంద్రనాధ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిపి పాఠశాల నందు డిస్లెక్సీయా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్లెక్సీయా ఉన్న పిల్లలు అక్షరాలను అర్ధం చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని,స్పెలింగ్‌ను తారుమారుగా రాస్తారని తెలిపారు.ఇలాంటి లక్షణాలు ఉన్న విద్యార్దులను ఉపాధ్యాయులు గుర్తించి వారి పరిస్థితిని అర్ధం చేసుకుని సులభపద్దతిలో భోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ 2 మునిసుబ్రమణ్యం ప్రధానోపాధ్యా యులు జ్ఞానశేఖర్ భవిత పాఠశాల ఉపాధ్యాయులు అయ్యప్ప రెడ్డి, నయోమి, విద్యార్దులు పాల్గొన్నారు.భోజన వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆమందూరులో సీసీ రోడ్లకు భూమిపూజ



ఏర్పేడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త: పల్లె పండుగ 3.0 కింద ఏర్పేడు మండలం ఆమందూరు పంచాయతీలో గురువారం సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆమందూరు, బీసీ కాలనీ, వ్యాసనగర్ వద్ద రూ.20 లక్షలతో సీసీ రోడ్లు వేయనున్నారు. మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, పీఆర్ డీఈ వినోద్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కేశినేని సుబ్రహ్మణ్యం, గుణాయాదవ్, రాచేటి సుబ్రహ్మణ్యం, కాంట్రాక్టర్ నారాయణ, నగేశ్, రామదాసు, వై.మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త నిబంధనలతో ప్రజలకు తిప్పలు! : కంఠా ఉదయ్

శ్రీకాళహస్తి, అక్టోబర్ 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో అక్టోబర్ 1, 2026 నుంచి అమల్లోకి వచ్చిన జనన, మరణ ధృవీకరణ పత్రాల కొత్త నిబంధనలపై స్పష్టత లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీకాళహస్తి 14వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ న్యాయవాది కంఠా ఉదయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం 2 సంవత్సరాలు దాటిన జనన, మరణాల నమోదుకు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలు తప్పనిసరి అని ప్రభుత్వం చెబుతోందని, అయితే ఈ ప్రక్రియకు సంబంధించిన అధికారిక సమాచారం, అనుసరించాల్సిన పనివిధానం (ఎస్ ఓ పి ) ఇప్పటివరకు కోర్టులకు అందలేదని ఆయన తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖలు స్పందించి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులకు అవసరమైన నిబంధనలు, గైడ్ లైన్స్ వెంటనే పంపి సమస్యను పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 8 ప్రభాతవార్త: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని మానసిక వికలాంగుల పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 బాలయ్య, న్యాయవాదులు రాజేశ్వరరావు, అరుణ్, ప్రజ్ఞశ్రీ, ఫిజియోథెరపిస్ట్ మోహన్, అధ్యాపకుడు జనార్దన్, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. న్యాయవాదులు మాట్లాడుతూ అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపుతారని తెలిపారు. మానసిక ఆరోగ్యంపై అపోహలు తొలగించి, అవసరమైన వారికి సహాయం అందించడమే లక్ష్యమన్నారు. మానసిక సమస్యలకు కూడా చికిత్స ఉందని, బాధను కుటుంబ సభ్యులు లేదా నిపుణులతో పంచుకోవాలని సూచించారు.

## వైసీపీ నేతలు...తమ పాలనపై సమాధానం చెప్పాలి

శ్రీకాళహస్తి అక్టోబర్ 8 ప్రభాతవార్త: పవన్ కళ్యాణ్ ప్రజా సేవను ప్రశ్నించే ముందు వైసీపీ నేతలు తమ ఐదేళ్ల పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాలని జనసేన నాయకులు పసుపులేటి నవీన్ కుమార్ అన్నారు. గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. పవన్ కళ్యాణ్ పై వైసీపీ నాయకులు, ముఖ్యంగా రోజా చేస్తున్న విమర్శలు అర్ధరహితమన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాయలసీమలో తాగునీరు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



తొట్టంబేడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త: 2026 సంవత్సరానికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులను ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ భవన్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. అంబేద్కర్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి బీ.చెంచయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల బలోపేతానికి, విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసే గురువులు సమాజంలో విలువైన ఆభరణా లన్నారు. ఉపాధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ విలువలు నశిస్తున్న సమాజానికి ఉపాధ్యాయులు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. సన్మాన గ్రహీతలు యువశ్రీ మురళి, స్వరూప శ్రీదేవి, చిరంజీవి, సురేష్ బాబు, సురేంద్ర, మేరీ వాసవి లత, రత్నాకర్, వెంకటేష్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రామ్మూర్తి, శ్రీహరి, డాక్టర్ శంకర్ రామయ్య, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, గజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాండ్ వెరిఫికేషన్స్

తిరుపతి హెల్త్, అక్టోబర్ 8 ప్రభాతవార్త: అగ్రిగోల్డ్ బాండ్ వెరిఫికేషన్స్ ఏర్పేడు మండలం, రామచంద్రాపురం, వారికి నేడు, రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తిరుపతి ఎస్పీ ఆఫీస్ ఏఆర్ గ్రౌండ్ నందు పరిశీలన ప్రక్రియ నిర్వహించ బడుతుందన్నారు. అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు న్యాయం అందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసి, మంత్రుల బృందం నిర్ణయ మేరకు అగ్రిగోల్డ్ బాధితులు ఏజెంట్ల వద్ద ఉన్న ఒరిజినల్ బాండ్ల సంబంధిత పత్రాల పరిశీలన, నమోదు పక్రియ కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్దేశిత ప్రాంతాలలో ఒరిజినల్ బాండ్, సంతకం చేసిన ఒరిజినల్ బాండ్ కలర్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు, పాన్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్బుక్ మొదటి పేజీ జిరాక్స్, ప్రస్తుతం ఉన్న విధంగా పాస్పోర్ట్ సైజ్ ఫోటో, డిపాజిటర్ యొక్క మొబైల్ నెంబర్, బ్యాంకు ఖాతాకు అనుసంధానమైన మొబైల్ నెంబర్, ఏజెంట్ పేరు ధ్రువీకరణ పత్రాలతో నిర్దేశిత కేంద్రాలకు హాజరు కావలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## టెట్ పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు: జాయింట్ కలెక్టర్



చిత్తూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త : ఉపాధ్యాయ అర్హత పరీక్ష( ఏపీ స్పెషల్ టెట్ 2026) పరీక్షను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించడానికి పక్కా ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశించారు. ఈనెల 11 నుండి 15వ తేదీ వరకు జిల్లాలో పరీక్ష జరగనున్న నేపథ్యంలో డెత్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై గురువారం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేట్ పరీక్ష ప్రతిరోజు రెండు సెషన్లలో జరుగుతాయని ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం 4 పరీక్షా కేంద్రాలలో 1,938 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. చిత్తూరులోని శ్రీనివాస టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్, పలమనేరులోని మదర్ థెరి సా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే దివ్యంగా అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలు, వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు చెల్లుబాటు అయ్యే ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద పక్కా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. అలాగే పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీ నారాయణ, ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## జనసేనకు కొత్త ఊపు...ఆత్మీయ సమావేశంలో ఐక్యతా రాగం!



శ్రీకాళహస్తి, అక్టోబర్ 8 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా రాజకీయాల్లో జనసేన హవా మరింత పెరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ బలోపేతం అవుతున్న వేళ, ఆధ్యాత్మిక నగరం శ్రీకాళహస్తిలో జనసేన శ్రేణులు దూకుడు పెంచాయి. ఇటీవల అమరావతిలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్న యువ నాయకులు మిద్దెల హరి,సత్రవాడ ప్రవీణ్‌లకు పట్టణంలో ఘన స్వాగతం లభించింది. ఏపీ బీసీ సంఘం శ్రీకాళహస్తి అధ్యక్షులు ఎస్.వి. రమణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం స్థానికంగా చర్చనీయాం శమైంది. కేవలం జనసేన కార్యకర్తలే కాకుండా కాపు సంఘం, బలిజ సంఘం, బీసీ సంఘాలు, శ్రీకృష్ణ దేవరాయ అభ్యుదయ సంఘం పెద్దలు ఒకే వేదికపైకి రావడం ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమావేశంలో రమణయ్య మాట్లాడుతూ జనసేన కేవలం పార్టీ కాదు, ఒక సామాజిక బాధ్యత. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అన్ని వర్గాలను కలుపుకుని వెళ్తున్నాం. నూతనంగా పార్టీలో చేరిన మిద్దెల హరి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సత్రవాడ ప్రవీణ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పనితీరును కొనియాడారు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మే నాయకుడు పవన్ కళ్యాణ్. మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు మేళగారం సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ దేశంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడటానికి ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మీయంగా తుఫాన్ అని పిలిచే పవన్ కళ్యాణ్ కారణం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ జయరామయ్య, కాపు నాయకులు గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్, పూల కృష్ణమూర్తి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత, ఏపీ బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి కైలసాని సాయికుమార్, కట్టా అమర్నాథ్, మునిశేఖర్ గౌడ్, లీలా మోహన్, గణేష్ రాయల్ తదితరులు, పెద్ద సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో మ్రోగిన ఎన్నికల నగారా!

### - వార్డులు 44కు పెంపు



శ్రీకాళహస్తి, అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపల్ ఎన్నికల కసరత్తు మొదలైంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా గతంలో వున్న ఎన్నికల వార్డులు 35 నుండి 44 పెంపొందుల చేస్తూ గురువారం మున్సిపల్ కమిషనర్ కెవి క్రిష్ణారెడ్డి ముసాదాను ప్రచురించారు. ఈ మేరకు మీడియాకు కూడా సమాచారం అందించారు. విలీనం కాబడిన తొట్టంబేడు పంచాయితీలో భాగమైన ఈదుల గుంట, సాయిబాబానగర్, వడ్డికండ్రిగ, రామచంద్రాపురం, ఎల్ఐసి కాలనీ, ఉడమలపాడు పంచాయతీలో భాగమైన దొమ్మరపాళెం పంచాయతీ, నారాయణ పురంగ్రామ పంచాయతీ, అరవకొత్తూరు గ్రామ పంచాయతీ, ఊరందూరు పంచాయతీలను కలుపుకొని మొత్తం జనాభాపై 35 వార్డులను 44 వార్డులుగా విభజించి, జనాభాపై 10శాతం ఎక్కువ లేక 10శాతం తక్కువ ప్రకారం అన్ని వార్డులు సమానంగా సరిహద్దులతో వార్డు విభజన చేయాల్సిందిగా ఉన్నతాధికారులు సూచనలు జారీ చేసియున్నారని కమిషనర్ వివరించారు. ఈ మేరకు వవార్డుల విభజన, ఓటర్ సంఖ్య ప్రాతిపదికగా ప్రతిపాదనలను సిద్ధం చేసి మున్సిపల్ కార్యాలయం నోటీసు బోర్డు నందు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, స్వర్ణవార్డు కార్యాలయ నోటీసు బోర్డుల్లో ప్రచురించడం జరిగిందన్నారు. ప్రజలు వార్డుల విభజన ప్రతిపాదనలపై తమ అభ్యంతరాలు, సూచనలు ఈనెల 14లోపు మున్సిపల్ కార్యాలయం పనిచేయు వేళల్లో తెలియజేయాలన్నారు.

## కరాటే పోటీల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ



శ్రీకాళహస్తి, అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో తమ ప్రతిభను చూపి అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న క్రీడా కారులను గురువారం రాత్రి పాఠశాల కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి అభినందిస్తూ సత్కరించారు. చెన్నైలో జరిగిన ఓకినావా కరాటే దోషోరిన్ ట్రైషింటన్ అసోసియేషన్, ఇండియా సారథ్యంలో నిర్వహించారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఆక్స్ ఫర్డ్ పబ్లిక్ స్కూలు విద్యార్థులు అద్భుత ప్రతిభకనబర్చి బహుమతులు సాధించారు. పోటీల్లో క్రాంతిరాణా, టాటా విభాగంలో ద్వితీయ బహుమతి, కుమిటే విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. సి. కిరణ్‌కుమార్ విద్యార్థి కుమిటే విభాగంలో ద్వితీయ స్థానం సాధించి బహుమతులు అందుకున్నారు. విద్యార్థుల విజయానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను మధుసూదన్‌రెడ్డి అభినందించి సత్కరించారు.

## మంచినీటి డ్రమ్ములు, డస్ట్‌బిన్‌లు వితరణ



ఏర్పేడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త: మండలంలోని గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశు రామేశ్వరాలయానికి నెల్లూరు వాస్తవ్యులు అత్యవసర వస్తువులను వితరణగా అందించారు. నెల్లూరుకు చెందిన ప్రసాద్ గుడిమల్లంలోని పరశు రామేశ్వ రాలయ భక్తులుగా వున్నారు. ఇటీవల ఛైర్మన్ బత్తల గిరినాయుడు నిర్వహించిన కుంభాభిషేక కార్యక్రమాలకు ఆకర్షితులైన ప్రసాద్ గురువారం ఆలయంలో అభిషేకాలకు, తాగు నీటికి ఐదు డ్రమ్ములను ఆలయంలో పరిశుభ్రత నిర్వ హణకు 10డస్ట్‌బిన్‌లను అలాగే పూజాకైంకర్యాలకు ఇత్తడి బిందెలను అందించారు. అన్నదానం కోసం 10బస్తాల బియ్యాన్ని అందించారు. దాతలకు ఆలయ ఛైర్మన్ గిరినాయుడు, ఇఓ మునిశేఖర్ వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచాలను అందించారు.

## శివయ్య సేవలో జర్ని నటి



శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని జర్ని సినిమాలో నటించిన అనన్య పూజలు జరిపించుకున్నారు. గురువారం ఆమె రాగా ఆమెకు మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్‌శ్యాం దంపతులు స్వాగతం పలికారు. ఆమెకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆమెకు స్వాగతం పలికిన వారిలో దినేష్,సోహైల్, ఇర్ఫాన్‌లున్నారు.

## రైతులకు డిజిటల్ యాప్...డీలర్లకు అవగాహన




శ్రీకాళహస్తి,అక్టోబర్ 8 ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరికొత్తయాప్ ద్వారా రైతులే స్వయంగా ఏమి కావాలో బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించిందని దాంతో ఎరువులకొనుగోలు ఇక మరింత సులభతరం అవుతుందని శ్రీకాళహస్తి సహాయ వ్యవసాయ సంచాలకులు పి.రమేష్‌రెడ్డి అన్నారు. ఇక్కడి ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రధానంగా కొత్తగా రూపొందించిన ఎఫ్ఎఫ్ఎస్‌యాప్‌కు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సుకు రైతులతోపాటు ఎరువుల డీలర్లను ఆహ్వానించారు. శ్రీకాళహస్తి వ్యవసాయ డివిజన్‌లోని ఐదు మండలాలరైతులతో పాటు డీలర్లు హాజరయ్యారు. రమేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన యాప్‌తో రైతులు దుకాణాల వద్దకు వెళ్ళి గంటల తరబడి నిరీక్షించే జాప్యం లేకుండా యూరియా,డిఏపిలను తీసుకోవచ్చునన్నారు. ఈ యాప్‌ను రైతులు తమ సెల్ ఫోన్లో డౌన్‌లోడ్ చేసుకొని దాని ద్వారా బుక్ చేసుకోవచ్చునన్నారు. రైతులు డీలర్ వద్దకు వెళ్ళిన వెంటనే తమకు కావాల్సిన ఎరువులను తీసుకెళ్ళవచ్చునన్నారు.ఇ ది కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగంలో తీసుకొచ్చిన డిజిటల్ విప్లవం అన్నారు.యాప్‌లో బుక్ చేసుకున్న తరువాత మూడు రోజుల లోపల సరకులు తీసుకోక పోతే ఆర్డర్ రద్దు అవుతుందన్నారు.ఈ సమావేశంలో ఆగ్రికల్చరల్ ఆఫీసర్ సూర్యప్రకాష్‌రెడ్డి మండలాల అధికారులు మమతరెడ్డి (శ్రీకాళహస్తి),సురేంద్రరెడ్డి(తొట్టంబేడు), సారిక(ఏర్పేడు),షణ్ముగం (బుచ్చినాయుడు కండ్రిగ) మురళి కృష్ణ(కెవిబిపురం) పాల్గొన్నారు.

## టాటా ట్రస్ట్ సహాకారంతో బాలామృతం ఫ్లస్ పంపిణి



శ్రీకాళహస్తి అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో గురువారం అంగన్‌వాడి ఏర్పాటు చేసిన 'పోషణ్‌మా' కార్యక్రమాలకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమాలను శ్రీకాళహస్తి సిడిపిఓ శాంతి దుర్గ రూపకల్పన చేసారు. సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ప్రతి తల్లికి పోషణ-ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అనే కార్యక్రమాలను ఏర్పాటు చేసి తల్లి,బిడ్డలకు రక్షణగా పౌష్టికాహారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమాలను అంగన్‌వాడి ప్రాజెక్టు అధికారులు భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. ఎంఎల్‌ఏ మున్సిపల్ కార్యాలయం వద్దకు రాగా ఆయనకు మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డి వారి సిబ్బంది స్వాగతం పలికారు. కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎంఎల్‌ఏ మహిళలనుద్దేశించి మట్లాడుతూ పిల్లలు, తల్లుల ఆరోగ్యానికి పౌష్టికాహారం ప్రాముఖ్యతను, ఆహారంలో వైవిద్యతను వివరిస్తూ 'మన అంగన్‌వాడి-మన బాధ్యత' అనేభావన అందరూ అలవర్చుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో సిడిపిఓ శాంతి దుర్గ,మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డి,శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు,టాటా ట్రస్టు ప్రోగ్రాం అసోసియేట్ లక్ష్మీ,ఐసిడియస్ సూపర్‌వైజర్లు,అంగన్‌వాడి కార్యకర్తలు హాజరయ్యారు.

## నిత్యాన్నదాన పథకానికి రూ.2లక్షలు విరాళం



శ్రీకాళహస్తి అక్టోబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి నెల్లూరుకు చెందిన గదిరెడ్డి రాజమ్మ కుటుంబ సభ్యులతో రూ.2,00,116లు విరాళాన్ని అందించారు. ఇఓ బికె వెంకటేశులు, ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి,ఎఇఓ లోకేష్‌బాబు సమక్షంలో గాదిరెడ్డి రాజమ్మ తరపున రూ.2,00,116లు విరాళాన్ని అందించారు. వారికి ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతో పాటు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలను అందించారు.

## పొలాల్లో నేలవాలిన విద్యుత్ స్తంభాలు



తొట్టంబేడు అక్టోబర్ 8 ప్రభాతవార్త: మండలంలోని జ్ఞానమ్మ కండ్రిగ కొత్త కండ్రిగ గ్రామాల పొలాల్లో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం గ్రామస్తులకు శాపంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవి స్తుందోనని పంట పొలాల్లో రైతులు భయాంధ్రోళనకు గురౌతున్నారు. ఏడాది క్రితం నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు నేటికీ అలాగే పడి ఉండటం, అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పొలం పనులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. తోట్టంబేడు మండలం కొత్త కండ్రిగ పరిధిలోని పొలాల్లో గత ఏడాది వర్షాలు, గాలులకు రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. స్తంభాలపై ఉన్న విద్యుత్ తీగలు పొలాల్లో, నీరు పారుతున్న కాలువల్లో పడటానికి రెడీగా ఉన్నాయి . ఈ విషయంపై గ్రామస్తులు తొట్టంబేడు విద్యుత్ ఏఈకి పలుమార్లు ఫిర్యాదు చేశారు. లిఖితపూర్వకంగా, ఫోన్ ద్వారా మండల సమావేశాల్లో విన్నవించినా అధికారుల నుండి స్పందన లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఏకగ్రీవాలకు లేవ్...స్థానిక సమరానికి వైఎస్సార్‌సీపీ రెడీ!



తిరుపతి రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ప్రతి పంచాయతీలో పార్టీ తరఫున బలమైన అభ్యర్థులను గుర్తించి బరిలోకి దించాలని ఆ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సూచించారు. ఏకగ్రీవాలకు అవకాశం లేకుండా ఎన్నికలు జరిగేలా క్షేత్రస్థాయిలో కార్యాచరణ రూపొందిం చుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండలంలోని బ్రాహ్మణపట్టు, పాడిపేట, ముండ్లపూడి, తిరుచానూరు, పద్మావతీపురం, శ్రీనివాసపురం, ఓటేరు, వేదాంతపురం పంచాయతీల్లో గురువారం నిర్వహించిన స్థానిక ఎన్నికల సమాయత్త సమావేశాల్లో ఆయన మాట్లాడారు. వార్డు సభ్యుడి నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ వరకు అన్ని స్థానాల్లో పోటీకి అనువైన అభ్యర్థులను గుర్తించాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికతోపాటు వారి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

**విభేదాలకు స్వస్తి.. సమన్వయమే బలం:**

పార్టీలోని చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి సమన్వయంతో ముందుకు సాగాలని హర్షిత్‌రెడ్డి సూచించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. కరోనా సమయంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అవినీతి, దేవాలయాలపై దాడులు తదితర అంశాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం ఆయా పంచాయతీల నాయకులు, పార్టీ శ్రేణులకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన గుర్తింపు కార్డులను చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మండల పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల ముఖ్యనేతలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రోజా గారూ...అభివృద్ధిపై రాజకీయాలు చేయడం సరికాదు



విజయపురం, అక్టోబరు 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో రెండేళ్ళ కూటమి ప్రభుత్వ పాలనలో సుమారు 24 వేల కోట్ల రూపాయలు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేస్తే రాయలసీమ ప్రాంతానికి అందులో 51 శాతం నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నాయకురాలు రోజా రాజకీయంగా రాద్ధాంతం చేసి డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు మండి పడ్డారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు ఎన్ని నిధులు, ఎక్కడ ఖర్చు చేశారో చెప్పగలరా అని రోజాను ప్రశ్నించారు. ప్రాజెక్టులకు ఖర్చు చేసిన లెక్కలు తాము చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అందుకు మీరు సిద్ధమా అని ఎద్దేవా చేశారు. గురువారం మండలకేంద్రమైన విజయపురంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కూటమిప్రభుత్వం గత రెండేళ్ళలో రాయలసీమకు చేసిందేమీ చేయలేదని రోజా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పదే పదే రోజా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసే ఆరోపణలు చూస్తుంటే ఒక్క విషయం స్పష్టంగా అర్థమవుతోందన్నారు. రెండేళ్ళలో కూటమి ప్రభుత్వం రాయలసీమకు చేసిన పనులు కనిపిస్తున్నా రాజకీయంగా అవి కనిపించనట్లు నటించడం ఆమె మొదలు పెట్టారు. రాయలసీమకు ఏమీ చేయలేదని చెప్పడం అంటే రోజా ప్రజలను తప్పుదోవ పెట్టించడమే. వైసీపీ ఐదేళ్ళ పాలనలో రాయలసీమకు ఎం చేశారని మీరు ఇప్పుడు రాయలసీమ రైతుల గురించి మాట్లాడడం రాజకీయంగా ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇకనైనా చౌకబారు రాజకీయ ప్రసంగాలు చేయడం మానుకుంటే ఆమెకు మంచిదని తెలిపారు.